SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 12 ఫిబ్రవరి 2023

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

★ గుంటూరు జిల్లా, నగర అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నేరేళ్ళ సురేష్
★22వ డివిజన్ లో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర నాయకులు నాయబ్ కమాల్, వడ్రాణం మార్కండేయ బాబు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ శక్తికి మించి శ్రమిస్తున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారికి ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని జనసేన పార్టీ జిల్లా, నగర అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నేరేళ్ళ సురేష్ అన్నారు. జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో శనివారం 22వ డివిజన్ పరిధిలోని శ్రీనివాసరావుతోటలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గాదె, నేరేళ్ళ మాట్లాడుతూ ఇంతకాలం అన్ని రాజకీయ పార్టీలు కార్యకర్తల్ని రాజకీయ అవసరాలకు ఉపయోగించుకొని వదిలేసేవారని, జనసేన మాత్రం కార్యకర్తలకి ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకుంటుందన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలే పునాది అని అలాంటిది జనసేన పార్టీకి క్రియాశీలక కార్యకర్తలే ఐదు లక్షలు వరకు ఉన్నారంటే పార్టీ ఎంత బలోపేతంగా ఉందొ అర్థం చేసుకోవచ్చన్నారు. క్రియాశీలక సభ్యత్వాల్లో జిల్లాను ప్రధమ స్థానంలో ఉంచేలా జనసైనికులు కృషి చేయాలని గాదె, నేరేళ్ళ కోరారు. రాష్ట్ర కార్యదర్శి, మైనారిటీ నాయకులు నాయబ్ కమాల్ మాట్లాడుతూ జనసేన పార్టీలో క్రియాశీలక కార్యకర్తలుగా సభ్యత్వం తీసుకునేందుకు ప్రజలు ఎంతో ఉత్సాహం చూపిస్తున్నారన్నారు. మరో రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా ఇప్పుడు జనసేన గ్రాఫ్ ఎంతో పెరిగిందని, ఈ నేపధ్యంలో క్రియాశీలక సభ్యత్వాలు రికార్డ్ స్థాయిలో నమోదు అయ్యే అవకాశం ఉందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రజా పోరాటాలకు, ఉద్యమాలకు ప్రజల నుంచి పెద్దఎత్తున మద్దతు లభించటం ఎంతో ముదావహం అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైనారిటీ నాయకులు షేక్ నాయబ్ కమాల్, దళిత నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావులు తమ క్రియాశీలక సభ్యత్వాలను రెన్యూవల్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అడపా మాణిక్యాలరావు, నగర పార్టీ కార్యదర్శిలు బండారు రవీంద్ర, బాషా, డివిజన్ అధ్యక్షులు సయ్యద్ షర్ఫుద్దీన్, బాలకృష్ణ, శానం రమేష్, నాయకులు రామిశెట్టి శ్రీనివాస్, చెన్నా పోతురాజు, కోనేటి ప్రసాద్, సయ్యద్ రఫీ, వడ్డె సుబ్బారావు, సెంట్రింగ్ వెంకటేశ్వరరావు, పుల్లంసెట్టి ఉదయ్, రాష్ట్ర రెల్లి యువత నాయకులు సోమి ఉదయ్, పులిగడ్డ గోపి, కోలా అంజి, నండూరి స్వామి, శేషు, బాషి, బాలయ్య, శెట్టి శ్రీను, గోపిశెట్టి రాజశేఖర్, సురేష్, కోటేశ్వరరావు చిరంజీవి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 12 ఫిబ్రవరి 2023



గాయపడిన స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు మెరుగైన వైద్యం అందించాలి

శతఘ్ని న్యూస్: విశాఖ ఉక్కు కర్మాగారంలో చోటు చేసుకున్న ప్రమాదంలో 10 మంది ఉద్యోగులు తీవ్రంగా గాయపడిన ఘటన దురదృష్టకరమని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ఉద్యోగులకు మెరుగైన వైద్యం అందించే విధంగా స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి. ఉద్యోగుల కుటుంబాలకు ధైర్యం చెప్పాల్సిన బాధ్యత అధికారులకు ఉంది. గాయపడిన వారిలో కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నందున వారిని ఆర్థికంగా ఆదుకోవాలి. స్టీల్ ప్లాంట్ లో భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలని నాదెండ్ల మనోహర్ కోరారు.

మా ప్రాంతం, మన సచివాలయం కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్

శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: స్థానిక 26బి వార్డు సచివాలయం ప్రాంతంలో జనసేన పార్టీ నాయకులు కర్రి ధర్మారావు ఆధ్వర్యంలో మా ప్రాంతం మన సచివాలయం కార్యక్రమం లో జనసేన పార్టీ కాకినాడ సిటి ఇంచార్జ్, పి.ఏ.సి సభ్యులు ముత్తా శశిధర్ పాల్గొని స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు మాట్లాడుతూ ముఖ్యంగా కరెంట్ బిల్లు, చెత్త పన్ను చెల్లింపులు భారంగా మారాయని బాధితులు పేర్కొన్నారు. ఇళ్ళు ఇస్తున్నామని చెపుతున్నారు కానీ ఏదొ కొంతమందికే మంజూరు చేసారనీ, అవికూడా ఎక్కడ ఉన్నాయో తెలియడంలేదన్నారు. ముత్తా శశిధర్ వద్ద మొర పెట్టుకున్న బాధితురాలి ఆవేదన పై ఆయన స్పందిస్తూ జగన్ పాలన మోసాల పుట్ట అని వైకాపా ప్రభుత్వం ఇంటింటికి తిరిగి పంపిణీ చేసిన సంక్షేమ పథకాల చిట్టా రుజువు చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సమస్యలపై నాయకులను ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని ధైర్యం చెప్పారు. రూ 20 వేలు కట్టించుకుని ఇళ్ళ పట్టాలు ఇస్తామని ఎవరైనా వస్తే ఎందుకు కట్టాలి వివరాలు ఇమ్మని అడగండి అన్నారు. జగన్ మాట నమ్మి మోసపోయామని అందుకు ఫలితం గా ఇన్ని రకాల అనర్థాలు వెంటాడుతున్నాయి అని, సన్న బియ్యం పేరుతో పేదలను నట్టేట ముంచారనీ, ఈ వై.సి.పి ప్రభుత్వ హయంలో మత్స్యకారుల ప్రాణాల ప్రాణాలకు విలువ ఇవ్వడం లేదని అన్నారు. వై.సి.పి ప్రభుత్వ అరాచకాలు, ఆగడాలు నిలువరించాలంటే ప్రజలు పోరాట బాట పట్టాలని సూచించారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు వారివెంట జన సేన పార్టీ అండగా ఉంటునదని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తలాటం సత్య, కాకినాడ సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మడ్డు విజయ్ కుమార్, పద్మరాజు, వెంకట్రామన్, ఓలేటి రాంబాబు, పి.రాము, సతీష్, బ్రహ్మయ్య, కర్రి ధర్మారావు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ సత్తెమ్మ తల్లి జాతర ఉత్సవాలలో పాల్గొన్న పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం: ముమ్మిడివరం మండలం, సిహెచ్ గున్నేపల్లిలో శ్రీ శ్రీ శ్రీ సత్తెమ్మ తల్లి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉత్సవ కమిటీ మర్యాదపూర్వక ఆహ్వానం మేరకు రాష్ట్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జ్ పితాని బాలకృష్ణ శ్రీ శ్రీ శ్రీ సత్తెమ్మ తల్లి ఉత్సవములోపాల్గొని, అమ్మవారిని ప్రార్థించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ముకుంద నాయుడును పరామర్శించిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: వనపర్తి: జనవరి 24వ తేదీన వారాహి ప్రత్యేక పూజల కోసం పవన్ కళ్యాణ్ కొండగట్టు యాత్రకు వనపర్తి జిల్లా కో-ఆర్డినేటర్ ముకుంద నాయుడు బయలుదేరి వస్తున్నసమయంలో ప్రమాదవశాత్తు ఆయన వాహనం ఆక్సిడెంట్ కు గురై ముకుంద నాయుడు కు తీవ్ర గాయాలైనాయి. ఈ సందర్భంగా జనసేన వనపర్తి జిల్లా నాయకులు ఏమి రెడ్డి రాకేష్ రెడ్డి, ఏదుల శరత్ గౌడ్, మరియు రవి ముకుంద నాయుడు నివాసంలో ఆయనను పరామర్శించి, వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

జలుమూరు మండలంలో ఇంటింటికి జనసేన క్యాలెండర్ ల పంపిణీ

శతఘ్ని న్యూస్: జలుమూరు మండలం, అందవరం పంచాయతీ, రామకృష్ణాపురం గ్రామంలో జనసేన నాయకులు నడుపూరు తిరుపతిరావు ఆధ్వర్యంలో జనసేన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం జలుమూరు మండలంలో ప్రతి ఇంటింటికి జనసేన క్యాలెండర్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా తిరుపతిరావు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాల మేరకు సమాజంపట్ల, నిరుపేదల పట్ల ఆదుకునే విధంగా అతీతంగా నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 12 ఫిబ్రవరి 2023

క్రియాశీలక కార్యకర్తలకు ప్రమాద బీమా చెక్కులను అందించిన పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం మండలం, సిహెచ్ గున్నేపల్లికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యులు భోగి శెట్టి తిరుమల దుర్గ పల్లమరాజు మరియు ముమ్మిడివరం మండలం, అనాతవరం గ్రామానికి చెందిన మరొక క్రియాశీలక సభ్యులు మునుకోటి పల్లంరాజు అలియాస్ జాజి ఇటీవల యాక్సిడెంట్ కు గురయ్యారు. క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నందున ఈ ఇరువురికి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఇన్సూరెన్స్ నిమిత్తం చెరొక 50000 వేల రూపాయల చెక్కులు పంపించి వారికి అందించవలసినదిగా సూచించారు. ఈ మేరకు వారిరువురికి శనివారం రాష్ట్ర జనసేన పార్టీ రాజకీయాల కమిటీ సభ్యులు, ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జ్ పితాని బాలకృష్ణ చెక్కులు అందించడం జరిగింది. ముందుగా భోగి శెట్టి పల్లమరాజుకు 50,000 వేల రూపాయల చెక్కు అందజేశారు. అనంతరం మునుకోటి పల్లంరాజుకు 50,000 వేల రూపాయల చెక్కును పితాని బాలకృష్ణ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొల్ల కోటి వెంకన్న బాబు, గొల్లకోటి సాయిబాబు, యాళ్ల చంటి, గాలి దేవర బుల్లి, కడలి వెంకటేశ్వరరావు, బొక్క బుల్లబ్బాయ, శీలం వెంకటేశ్వరరావు మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయించుకోండి .. పులి మల్లికార్జున రావు

శతఘ్ని న్యూస్: కందుకూరు నియోజకవర్గం : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన అదినేత పార్టీ కోసం పని చేస్తున్న జనసైనికులకు, వీరమహిళలకు, కార్యకర్తలకు కోసం ప్రతిష్తాత్మకంగా తీసుకువచ్చిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంద్వారా సభ్యత్వాన్ని చేయించుకున్న ప్రతి కార్యకర్తకి బరోసా కల్పించడానికి ప్రమాదవశాత్తు మరణించిన వారికి 5లక్షల భీమా చెక్కు, ప్రమాదంలో గాయపడిటే 50 వేలు హాస్పిటల్ ఖర్చులు పార్టీ నుంచి సహాయం చేసేలా చూస్తారని కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ పులి మల్లికార్జున రావు తెలియజేశారు. క్రియా శీలక సభ్యత్వ కార్యక్రమం ఫిబ్రవరి 10 నుంచి 28వ తేదీ వరకూ కొనసాగుతుందని, సభ్యత్వం కావలసిన వారు జనసేన పార్టీ గుడ్లూరు ఆఫీసు నందు వాలంటీర్లగా నియమితులైన వారిని కలసి సభ్యత్వ నమోదు కోసం ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజు ఫోటో, నామిని ఆధార్, 500 సభ్యత్వ రుసుము, పర్మినెంట్ ఫోన్ నెంబర్ తో జనసేన పార్టీ ఆఫీసు నందు సంప్రదించగలరని పులి మల్లికార్జున రావు తెలిపారు.

సోదే రాంబాబుని పరామర్శించిన డాక్టర్ పిల్లా శ్రీధర్

శతఘ్నిన్యూస్:పిఠాపురంనియోజకవర్గం ఉప్పడ అమీనాబాద్ నందు కొద్దిరోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ కారణంగా ఇంట్లోనే చికిత్స పొందుతున్నటువంటి సోదే రాంబాబుని పరామర్శించిన పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ అనంతరం వారి అనారోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని తగిన సలహాలు సూచనలు వారికి అందించడం జరిగింది వారి కుటుంబ అవసరాల నిమిత్తం ఒక నెలకు సరిపడా 50 కేజీల బియ్యం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మత్స్యకార నాయకులు వంక కొండబాబు పల్లేటి జాన్సన్, పలివెళ్ల నాని, కొత్తపల్లి రాజు, సిహెచ్.శశిధర్, సోదే రవికిరణ్, పల్నాటి మధు మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

ఆవులమంద గ్రామంలో టిడిపి, వైసిపి పార్టీల నుంచి జనసేన పార్టీలోకి భారీ చేరికలు

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, దర్శి నియోజకవర్గంలోని, కురిచేడు మండలం, ఆవులమంద (కొత్తూరు) గ్రామంలో టిడిపి, వైసిపి పార్టీల నుంచి జనసేన పార్టీలోకి చేరిన 50 కుటుంబాలు. ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ ఆదేశాల మేరకు పార్టీలోకి జనసేన కండువా కప్పి ఆహ్వానించిన ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు వరికూటి నాగరాజు. అనంతరం పార్టీ సిద్ధాంతాల గురించి వివరించిన వరికూటి నాగరాజు వారి చేత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపించడం జరిగినది.



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 12 ఫిబ్రవరి 2023



క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన చిల్లపల్లి

శతఘ్ని న్యూస్: మంగళగిరి నియోజకవర్గం: జనసేన పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న మూడో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళగిరి నియోజకవర్గంలో ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాస రావు శనివారం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గం మొత్తంగా గత సంవత్సరం 2 వేలు పైచిలుకు సభ్యత్వాలు చేశారని, ఈ ఏడాది ఆ సంఖ్య మరింత పెరగాలని ఆయన కోరారు. సభ్యత్వం క్రియాశీల కార్యకర్తలకు భరోసా ఇచ్చే విధంగా ఉంటుందని, కార్యకర్తలు ఎవరైనా ప్రమాదవశాత్తు గాయపడిన, మరణించిన వారి కుటుంబాలకు అండగా ఉండేలా జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు క్రియాశీలక సభ్యత్వంను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కావున మంగళగిరి నియోజకవర్గంలోని పార్టీ వాలంటీర్లు సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, చేనేత వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు (జెఎస్సార్), చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతం మధు, మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు దాసరి శివ నాగేంద్ర, గుంటూరు జిల్లా కార్యదర్శి రావిరమా, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, క్రియాశీలక సభ్యత్వ నమోదు వాలంటరీలు నందం మోహన్ రావు, జొన్నాదుల పవన్ కుమార్, పోకల నరేంద్ర, లాల్ చంద్, చిల్లపల్లి యూత్ అధ్యక్షులు మేకల సాయి, చిల్లపల్లి యూత్ సభ్యులు గోపి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన గౌతమ్ కుమార్

శతఘ్ని న్యూస్: ఉరవకొండ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయసాధనకు, నాదెండ్ల మనోహర్, జిల్లా అధ్యక్షులు వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రవేశ పెట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంద్వారా సభ్యత్వాన్ని చేయించుకున్న ప్రతి కార్యకర్తకి బరోసా కల్పించడానికి ప్రమాదవశాత్తు మరణించిన వారికి 5లక్షల భీమా చెక్కు, ప్రమాదంలో గాయపడితే 50 వేలు హాస్పిటల్ ఖర్చులు పార్టీ నుంచి సహాయం చేసేలా చూస్తారని తెలియజేశారు. క్రియా శీలక సభ్యత్వ కార్యక్రమం ఫిబ్రవరి 10 నుంచి 28వ తేదీ వరకు ఉంటుందని, సభ్యత్వం కావలసిన వారు జనసేన పార్టీ ఉరవకొండ ఆఫీసు నందు సంప్రదించాలని, సభ్యత్వ నమోదు కోసం ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజు ఫోటో, నామిని ఆధార్, 500 సభ్యత్వ రుసుము, పర్మినెంట్ ఫోన్ నెంబర్ తో జనసేన పార్టీ ఆఫీసు నందు సంప్రదించగలరని జనసేన తరపున తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు అధ్యక్షులు కేశవ్, విదపనకల్ మండల అధ్యక్షులు గోపాల్, బెలుగుప్పా మండల అధ్యక్షుడు సుధీర్, నాయకులు రాజేష్, హరిశఒకర్ నాయక్, తిలక్, సురేష్, గోపి, నారాయణ, తిప్పయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటా జనసేన క్రియాశీలక సభ్యత్వ అవగాహన కార్యక్రమం

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా శ్రీకాళహస్తి పట్టణంలోని కొండ మిట్ట కాలనీలో ఇంటింటికీ పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగాగ్రామంలోని ప్రతి గడపకు వెళ్ళి జనసేన పార్టీ గురించి వివరిస్తూ పార్టీకి అండగా నిలబడిన వాళ్ళ కోసం అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఏవిధంగా అండగా నిలబడుతున్నారో వివరిస్తూ, సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ అందిస్తూ సేవలను వివరించారు. దానికి సంబంధించిన ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాన్ని ఇంటింటికి పంచిపెట్టారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ గారిని ఆశీర్వదించాలని ప్రజలను కోరడం జరిగింది. శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, తొట్టంబేడు మండల అధ్యక్షులు గోపి, జిల్లా కార్యదర్శి పద్మజ, ఐటీ కోఆర్డినేటర్ శివ కుమార్, వీర మహిళలు పుష్ప, జ్ఞాన ప్రసూనాంభ, నాయకులు రవి కుమార్ రెడ్డి, నితీష్ కుమార్, గిరీష్ జనసైనికులు బాలు, హేమంత్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 12 ఫిబ్రవరి 2023

క్రీడలపై క్రీనీడలు!

*** పేకమేడల్లా కూలిపోతున్న ఆటల ఆశలు**

*** వివాదాలకు కేరాఫ్ గా క్రీడా సంఘాలు**

*** శాప్ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తం**

*** ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్న క్రీడాకారులు**

శతఘ్ని న్యూస్: కోన శ్రీకర్ భరత్... ఆంధ్రా నుంచి చాలాకాలం తర్వాత టీమ్ ఇండియా టెస్టు క్రికెట్ జట్టులో స్థానం సంపాదించిన కుర్రాడు. శ్రమతో, పట్టుదలతో సాధారణ మధ్య తరగతి కుటుంబం నుంచి తన కలను నిజం చేసుకున్న యవకెరటం. ఇలాంటి యువతకు ఆంధ్రప్రదేశ్ లో కొదవ లేదు. అహర్నిశలు కష్టపడి, దేశం గర్వపడేలా చేయగల యువశక్తి మన దగ్గర ఎంతో ఉంది. అయితే రాష్ట్రంలో క్రీడాకారులకు అనువైన సౌకర్యాలు ఎక్కడా కనిపించడం లేదు. మౌలిక వసతులు సరిపోవడం లేదు. మైదానాలు లేని దుస్థితి... శిక్షకులు కనిపించని దౌర్భగ్యం నెలకొంది. అర్థంపర్థం లేని సొంత నిర్ణయాలు.. సంఘాల్లో కుమ్ములాటలు... లైంగిక వేధింపుల వెక్కిరింతలు తప్ప క్రీడల ప్రాధాన్యం పెరగడం లేదు. క్రీడలను ఉద్ధరిస్తామని వైసీపీ ప్రభుత్వం ఆర్భాటంగా జగనన్న స్పోర్ట్స్ క్లబ్స్ పేరిట కొత్త విధానం తీసుకొచ్చింది. దాని విధివిధానాలు ఏమిటో... అసలెందుకు ఈ విధానమో కూడా క్రీడాశాఖ పరిధిలోని వారికి అర్థం కాని దుస్థితి ఉంది.క్రీడాశాఖ పరిధిలో కోచ్‌ల క్రమబద్ధీకరణ లేదు.. కొత్త కోచ్‌ల నియామకాల్లేవు. క్రీడాకారులకు ప్రోత్సాహకాలూ లేవు. మూడేళ్లుగా వివిధ క్రీడా సంఘాలకు గ్రాంట్లు సైతం లేవు. స్వయంకృషితో ఎవరైనా పతకాలు నెగ్గి రాష్ట్రానికి వస్తే వెంటనే వారితో ఫొటోలు దిగి పబ్లిసిటీ చేసుకోవడం.. ఆపై మరచిపోవడం అలవాటుగా మారింది. ఒలింపిక్, క్రీడా సంఘాల కుమ్ములాటలు దీనికి అదనం. క్రీడాభివృద్ధికి పాటుపడాల్సిన శాప్ శిక్షణ వదిలేసి ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టడం క్రీడాకారులకు శాపంగా మారింది. ఖేలో ఇండియా పథకంలో భాగంగా గత మూడేళ్లలో 30 మంది ప్లేయర్లు శిక్షణ తీసుకోగా, ఈ ఏడాది ఏపీ నుంచి ఒక్క ఆటగాడు కూడా శిక్షణ తీసుకోలేదంటే.. పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గుజరాత్‌లో ఇటీవల జరిగిన జాతీయ క్రీడల్లో మన పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక టాప్–5లో నిలిచాయి. ఆంధ్రప్రదేశ్ మాత్రం రెండంటే రెండు స్వర్ణాలతో 20వ స్థానానికి దిగజారిపోయింది. ఆ రెండు స్వర్ణాలు కూడా రాష్ట్రంలో సరైన క్రీడా వసతుల్లేక భువనేశ్వర్‌లోని రిలయన్స్ స్పోర్ట్స్ ఫౌండేషన్‌లో శిక్షణ తీసుకుంటున్న యర్రాజి జ్యోతి సాధించినవే. నేషనల్ గేమ్స్ లో 100మీ. పరుగు, హర్డిల్స్ విభాగాల్లో పసిడి పతకాలు జ్యోతి సాధించారు. జాతీయ రికార్డును తిరగరాసినా ప్రభుత్వం నుంచి కనీస ప్రోత్సాహం లేకపోవడం గమనార్హం. కేవలం జ్యోతి విషయంలోనే కాదు.. తమ ప్రభుత్వం అధికారంలోకొస్తే అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్ రాగాల వెంకట రాహుల్‌కు గ్రూప్–1 ఉద్యోగం ఇస్తామని ఎన్నికల సభల్లో సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదు. అమలాపురంలో బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తామని బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్‌కు అప్పటి క్రీడామంత్రి అవంతి శ్రీనివాస్ ఇచ్చిన హామీ గాలిలో కలిసిపోయింది. ఇలా ప్రతి క్రీడాకారుడికి ప్రోత్సాహం అందించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడేళ్లుగా క్రీడా సంఘాలకు ఇవ్వాల్సిన గ్రాంట్లలో నయాపైసా విడుదల చేయలేదు. సంఘాల్లోని వారే స్పాన్సర్లును పట్టుకొని ఎలాగోలా నిర్వహణ చూసుకుంటున్నారు. క్రీడారంగం, క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన రాష్ట్ర ఒలింపిక్ సంఘం రెండు వర్గాలుగా విడిపోయి తమ ఉనికి కోసం వీధి పోరాటాలు చేస్తోంది తప్ప క్రీడాభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఏపీ కంటే చిన్న రాష్ట్రాలు క్రీడలకు తగిన బడ్జెట్ కేటాయింపులు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఉద్యోగులకు జీతాలు, స్టేడియాల మెయింటెనెన్స్ తోనే మమ అనిపిస్తున్నారు. క్రీడలకు కేటాయించే అరకొర బడ్జెట్‌ను కూడా పూర్తిగా వెచ్చించే ప్రణాళిక శాప్‌కు లేకపోవడం దురదృష్టకరం. ''ప్రభుత్వం దగ్గర డబ్బుల్లేవు.. ఆదాయ మార్గాలను అన్వేషించండి.. ఇండోర్ స్టేడియాలు, స్విమ్మింగ్ పూల్ లు, క్రీడా మైదానాలను అద్దెకిచ్చి శాప్‌కు ఆదాయం సమకూర్చండి. స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద పెద్ద సంస్థల నుంచి విరాళాలు సేకరించి టోర్నమెంట్లు నిర్వహించండి..'' అంటూ శాప్‌లో కొత్త పల్లవి అందుకోవడం విచిత్రం. రాష్ట్రంలో కాంట్రాక్టు కోచ్‌లు మొత్తం 53 మంది ఉండగా, అవుట్ సోర్సింగ్‌లో సుమారు 100 మంది కోచ్ లున్నారు. ఈ లెక్కన చూస్తే నియోజకవర్గానికి ఒక్క కోచ్ కూడా లేని స్థితిలో రాష్ట్రం ఉంది. పే అండ్ ప్లే విధానంతో నిరుపేద క్రీడాకారులకు ఆటలు దూరమయ్యే పరిస్థితికి వైసీపీ ప్రభుత్వమే కారణం. మరో పక్క క్రీడా సంఘాల్లో కుమ్ములాటలు తప్పడం లేదు. రాష్ట్ర ఒలింపిక్ సంఘంలో మూడు గ్రూపుల మధ్య వివాదం జరుగుతోంది. ఇది రాజకీయ మలుపులు తిరుగుతుండటంతో... ఆ సంఘానికి ప్రాధాన్యం కూడా లేదు. అలాగే క్రీడా సంఘాలతో కనీసం అధికారుల సమావేశాలు, సమన్వయం కూడా పూర్తిగా కరవైంది. ఉద్యోగ నియామకాల్లో స్పోర్ట్స్ కోటాను అమలు చేస్తున్నామని ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంటోంది. వాస్తవ పరిస్థితి మాత్రం వేరు. ఉమ్మడి రాష్ట్రంలోని జీఓ నంబర్ 74 ప్రకారం మెరిటోరియస్ స్పోర్ట్స్ పర్సన్‌కు కేటాయించిన రెండు శాతం కోటాను ఎగ్జామ్ మెరిట్ ఆధారంగా భర్తీ చేస్తున్నారే తప్ప, స్పోర్ట్స్ మెరిట్‌ను పరిగణనలోకి తీసుకోవడం లేదు. కేంద్రం నుంచి ఖేలో ఇండియా ద్వారా వచ్చే నిధులను సరైన రీతిలో ఉపయోగించుకోవడంలో శాప్ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. కేంద్రం నిధులకు మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వలేక చేతులెత్తేసే పరిస్థితి ఉంది. మొత్తంగా రాష్ట్ర క్రీడాకారులు తమలోని ప్రతిభను గుర్తించి.. వివిధ రాష్ట్రాలకు వలసపోయేలా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయం.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 12 ఫిబ్రవరి 2023

పార్టీకి అండగా మన వంతు బాధ్యతగా విరాళాలు అందించే కార్యక్రమమే

నా సేన కోసం... నా వంతు

ప్రజలకు అండగా ఉండే జనసేన కోసం



ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ బ్యాంక్ ఖాతాకు అనుసంధానం అయిన

PhonePe paytm Google Pay UPI UNIFIED PAYMENTS INTERFACE

7288040505 (or) 7288040505@upi

ప్రక్రియ ద్వారా చాలా సులభంగా
రూ.10 నుండి పార్టీకి విరాళంగా అందించవచ్చు.

NOTE: Please furnish the details of the Donor
(PAN, Address) for tax exemption (U/s 80 GGC and 80 GGB)
to the mail Id: onlinedonations@janasenaparty.org

VOTE FOR GLASS /JANASENAPARTY

DOWNLOAD JANASENA ASTHRA
GET IT ON Google Play Download on the App Store